# డీజేఎఫ్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి
హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :




చలో పెద్దపెల్లి డీజే ఎఫ్ 5వ జాతీయ మహాసభ పోస్టర్ ను హుజూరాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్ చేతుల మీదుగా చలో పెద్దపెల్లి డీజే ఎఫ్ 5వ జాతీయ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. హుజురాబాద్ డివిజన్ కమిటీ డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న జర్నలిస్ట్ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ మరియు నిష్పక్షపాత సమాచార ప్రబోధానికి పాత్రికేయులు చేస్తున్న సేవలు అభినందనీయమైనవి. డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ వంటి సంస్థలు జర్నలిస్టుల హక్కులను కాపాడడంలో, సమాజానికి నిబద్ధతతో సేవ చేయడంలో ముందుండాలి." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ గౌరవ అధ్యక్షులు సంధ్యల వెంకన్న, ఉపాధ్యక్షులు మట్టెల సంపత్, ప్రధాన కార్యదర్శి పల్లె సతీష్ గౌడ్, కోశాధికారి మిట్టపల్లి సురేందర్, సహాయక కార్యదర్శి మొలుగు వంశి, ఈసీ మెంబర్ ముశం రమేష్ మరియు సంగాల రాజకుమార్ మరియు స్థానిక మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


www.asthram.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి

# అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
6 ఆగస్టు 2025
హైదరాబాద్

సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-




## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

- మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
- రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.



# స్థానికత నిబంధనను 2028 నుంచి అమలు చేయండి

**తెలంగాణకు సుప్రీంకోర్టు సూచన.. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌లో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వు చేసిన ధర్మాసనం**

దిల్లీ

ఎంబీబీఎస్‌లో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదివి ఉండాలని జారీ చేసిన నిబంధనలను తప్పుబడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది. మంగళవారం వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది. ఇంకేమైనా వాదనలుంటే శుక్రవారంలోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆదేశించింది. స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ గవాయ్ గత నెల 23న విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనానికి చెప్పారు. దాంతో విచారణ ముగించి... "తెలంగాణ శాశ్వత నివాసులైన - మిగతా3లో

## యూపీఐ రికార్డు

- ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది
- భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది

## ఏకపక్షం... నిరాధారం



- కుట్రపూరితంగా ఘోష్ కమిషన్ విచారణ!
- ఒక వైపే చూసి, విని, నిలబడి నివేదిక ఇచ్చినట్లుంది
- తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత లేదని కేంద్రమే చెప్పింది
- కాళేశ్వరం ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం లేదన్నది పచ్చి అబద్ధం
- ప్రజంటేషన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

హైదరాబాద్

"జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికిచ్చిన 665 పేజీల నివేదికలో నచ్చిన అంశాలను 60 పేజీలుగా బయటపెట్టారు. దీన్ని చూస్తుంటే.. కుట్రపూరితంగానే ఘోష్ కమిషన్ విచారణ జరిగినట్లు కనిపిస్తోంది. ఒక వైపే చూసి, విని, నిలబడి... ఏకపక్షంగా, నిరాధారంగా ఇచ్చిన నివేదిక ఇది. గతంలోనూ ఎంతోమంది రాజకీయ నేతలపై కమిషన్లు వేశారు. ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడలేదు. కేసీఆర్‌ను హింసించాలన్న కుట్రపూరిత దురుద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కమిషన్‌ను వేసినట్లుగా అర్థమవుతోంది. - మిగతా3లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్



## రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

- బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ఆద్వర్యం లో 300 మంది బిజెపి లో చేరిక
- బీజేపీ ఉద్యమాల ఫలితాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు
- ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు



హైదరాబాద్(పెద్దపల్లి)

పెద్దపల్లి జిల్లా విస్తృత స్థాయి కార్య కర్తల సమావేశంలో భాగంగా, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో, బీఆర్ఎస్ కు చెందిన నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి గారు.. తన అనుచరులతో పాటు - మిగతా3లో



## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

- మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తాం
- మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరిక
- 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది.
- ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్

2



## పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలి

- త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశాం
- ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..
- ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# 60 కోట్ల పెన్షన్ రికవరీ

- చనిపోయిన వారి పింఛన్ల రికవరీ
- గత ఏడాది కాలంలో 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు
- రికవరీకి ప్రభుత్వం ఆదేశాలు
- ఈ మేరకు సంబంధిత అధికారులకు గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఆదేశాలు జారీ
- వృద్ధులు, ఇత రకేటగిరీల వారికిచ్చే రూ.2,016 మొదలు.. దివ్యాంగులకు ఇచ్చే రూ.4,016 వరకు చనిపో యిన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఏడాది పాటు పింఛన్ మొత్తం జమ
- మరణించిన వారి బ్యాంక్ డెబి ట్ కార్డులను వారి కుటుంబీకులు ఉపయోగించి ఏటీఎంల నుంచి డబ్బు తీసుకున్నట్టుగా కూడా తేలింది



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సుమారు 28 వేల మందికి సంబంధించిన 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అలానే ఈ 28 వేల మంది పేర్లను పింఛన్ల జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. ఎవరి పింఛన్లు రికవరీ చేస్తున్నారు.. ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు కథేంటో తెలుసుకోవాలంటే తెలియాలంటే ఇది చదవాల్సిందే.తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వారందరికీ అందజేసిన పింఛన్లను రికవరీ చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో సుమారు 28 వేల మంది నుంచి.. - మిగతా3లో

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.



## రాహుల్ వ్యాఖ్యలు సరైనవే

- ఇండియా కూటమి పార్టీల నేతలు!
- రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు మందలించిన సంగతి తెలిసిందే.
- జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని
- రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది.
- రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారు

# ఏకపక్షం... నిరాధారం

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలో 665 పేజీల నివేదిక పెడితే వాస్తవాలను ప్రజల ముందుంచి ప్రభుత్వాన్ని నిలదీస్తాం". అని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు స్పష్టం చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు.. కమిషన్ వక్రీకరణలు, వాస్తవాలు' పేరుతో తెలంగాణ భవన్‌లో మంగళవారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను గాలికొదిలేశారు. భాజపా, కాంగ్రెస్ కలిసి భారత రాష్ట్ర సమితిపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్ కూలితే... ఎన్‌డీఎస్‌ఏ మూడు రోజుల్లోనే నివేదిక ఇచ్చింది. ఇదే గోదావరిపై పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు మూడుసార్లు కుప్పకూలింది. అక్కడికి ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు వెళ్లలేదు? ఇప్పుడు మేడిగడ్డపై హుటాహుటిన నివేదిక ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ అప్పటి ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలోనే పోలవరం కట్టారు. మేడిగడ్డలో పియర్స్ కుంగుబాటుకు బాధ్యులు కేసీఆర్, హరీశ్‌రావు అయితే.. మరి పోలవరం కూలిపోవడానికి బాధ్యుడు ప్రధాని మోదీనా? ఆ నిర్మాణాన్ని పర్యవేక్షించిన రాష్ట్ర ప్రభుత్వానిది బాధ్యతా? ఎన్‌డీఎస్‌ఏకి దేశమంతా ఒకే నీతి ఉంటుందా? రాష్ట్రానికో నీతి ఉంటుందా? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలితే.. ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలు కూడా బయటకు తీయలేదు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బాధ్యత వహిస్తారా? ఒకవేళ కాళేశ్వరం కుప్పకూలింది నిజమైతే.. గంధమల్లకు సీఎం కొబ్బరికాయ ఎలా కొట్టారు? మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకొస్తానని ఎందుకు చెబుతున్నారు? కాళేశ్వరం బాగుంటేనే కదా.. ఈ ప్రాజెక్టులోకి నీళ్లొచ్చేది? వందేళ్ల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరాన్ని కేసీఆర్ నిర్మించారు. ముమ్మాటికీ ఈ ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయినే. ధవళేశ్వరం కట్టిన సర్ ఆర్థర్ కాటన్‌పై కూడా అప్పట్లో కమిషన్ వేసి వేధించారు. కానీ, ఆయనను గోదావరి జిల్లాల ప్రజలు ఇప్పటికీ దేవుడిగా కొలుస్తున్నారు. అలాగే కాళేశ్వరం నిర్మించిన కేసీఆర్ కూడా భవిష్యత్‌లో తెలంగాణ ప్రజల గుండెల్లో దేవుడిగా చిరస్థాయిగా నిలుస్తారు. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే 24 గంటల కరెంటు ఇచ్చాం. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించాం. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాలువనైనా తవ్వారా? ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? వచ్చే మూడేళ్లలో కూడా ఈ ప్రభుత్వం చేసేదేమీ ఉండదు.

**నిపుణుల కమిటీ సూచనల మేరకే..**

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కింద అప్పట్లో పెట్టిన ఖర్చు రూ.3,700 కోట్లు మాత్రమే. రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని మంత్రి ఉత్తమ్ చెబుతున్నది అబద్ధమే. అనుమతులన్నీ ఉంటే.. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుమ్మిడిహెట్టి దగ్గర తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదు? తెలంగాణ ఏర్పడిన తర్వాత.. కేసీఆర్ పలుసార్లు కేంద్రంతో, మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాన్ని తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం మా నిర్ణయం కాదు. తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత లేదని అప్పటి కేంద్ర జలవనరుల మంత్రి ఉమాభారతి, సీడబ్ల్యూసీ రాసిన లేఖల్లో స్పష్టంచేశారు. 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. ప్రాజెక్టు పూర్తి కావాలన్న ఉద్దేశంతోనే తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చాం. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యం లేదు. అన్ని అంశాలూ డీపీఆర్‌లో ఉన్నాయి. 11 కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు ప్రాజెక్టును ఆమోదించాయి. అనుమతులు ఇచ్చిన ఏజెన్సీలనూ ఘోష్ కమిషన్ తప్పుబడుతుందా? నిపుణుల కమిటీ సూచనలను నాటి ప్రభుత్వం పక్కనపెట్టినట్లు కమిషన్ పేర్కొందంటూ సోమవారం నిర్వహించిన సమావేశంలో సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి పదే పదే చెప్పారు. వాస్తవానికి బ్యారేజీ నిర్మించడానికి మేడిగడ్డే అనుకూలమైన ప్రదేశమని ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీ పేర్కొంది. తాడిచెర్ల బొగ్గు గనులు, సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనులు ఉన్న కారణంగా మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు నేరుగా నీరు తరలించేందుకు అవరోధం ఏర్పడుతుందని నిపుణులు తెలిపారు. ఇంజినీర్ల సూచనల మేరకే మేడిగడ్డ- మిడ్ మానేరు మార్గాన్ని మార్చి.. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి బ్యారేజీకి నీటిని గోదావరి మార్గంలో తరలించాలని, ఈ క్రమంలోనే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించి ఎల్లంపల్లికి, అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీరు తరలించాలని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంశంలో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారని ఘోష్ కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది.

**కేసీఆర్ ఏకపక్ష నిర్ణయం కాదు**

కాళేశ్వరం ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తీసుకున్నాం. అసెంబ్లీ కూడా ఆమోదించింది. గవర్నర్ ప్రసంగంలోనూ కాళేశ్వరం అంశం ఉంది. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే గవర్నర్ చదువుతారు. బడ్జెట్ ప్రసంగంలోనూ ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని ప్రస్తావించారు. గవర్నర్ ఆమోదం లేకుండా బడ్జెట్ ప్రసంగాన్ని చదువుతారా? అసెంబ్లీలోనే దీనిపై కేసీఆర్ చర్చకు పెట్టారు కదా? కాళేశ్వరానికి క్యాబినెట్ ఆమోదం లేదని, అది కేసీఆర్ ఏకపక్ష నిర్ణయమని ఎలా అంటారు? కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఏ అనుమతి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టారు? డీపీఆర్ లేకుండానే పనులెలా ప్రారంభించారు? ఎలాంటి అనుమతులు లేకుండానే బిల్లులు ఎలా చెల్లించారు? నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతలకు ఒక్క అనుమతైనా ఉందా? ఉంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చూపించాలి. మేడిగడ్డలో కుంగిన రెండు పియర్స్‌ను వెంటనే బాగుచేయాలి. లేదంటే మేము తిరిగి అధికారంలోకి రాగానే మరమ్మతులు పూర్తి చేసి.. తెలంగాణ రైతాంగానికి నీళ్లు అందిస్తాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 300 మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరారు.పార్టీలో చేరిన వారికి రాంచందర్ రావు కండువా కప్పి బిజెపి పాఎర్టి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ అవినీతి పాలనను చూసారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను కూడా చూశారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయలేదు. గతంలో బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో మాత్రమే బిజెపి ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నిరంతరం పోరాటం చేసింది. కానీ ఆ పోరాటాల ఫలితాలను కాంగ్రెస్ పార్టీ పొంది, ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.ఇప్పుడు ప్రజలు బిజెపి ని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన యాతన అనుభవిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయం చేసేవారు అధికంగా ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించిన ఎరువులను రాష్ట్రానికి అందిస్తోంది. ఎక్కడా ఎరువుల కొరత లేదు.2024?25 రబీ సీజన్‌లో రాష్ట్రానికి అవసరమైన యూరియా పరిమాణం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది. అంటే అవసరానికి మించి అధికంగా ఇచ్చింది.అయినా కూడా రాష్ట్రంలో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కి చేరుతున్నాయి. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల జరుగుతోంది.ఎరువుల దుకాణాలపై రాష్ట్ర



ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణ లేదు. మానిటరింగ్ లేకపోవడం, వ్యవసాయ శాఖ అలసత్వం, బ్లాక్ మార్కెట్ నిరోధించడంలో విఫలమవడం ప్రధాన కారణాలు.బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇస్తూ దళారులకు సహకారం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.రైతులకు యూరియా కొరత తీరేందుకు రూ. 6300 కోట్ల వ్యయంతో కేంద్రం రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభించింది. పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ. 20 వేల కోట్ల అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ఆగస్టు 2న పీఎం కిసాన్ 20వ విడత నిధులుగా దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 20,500 కోట్లు నేరుగా జమచేయడం జరిగింది.ఎన్టీపీసీ ద్వారా 2600 మెగావాట్లతో పాటు ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ద్వారా 4310 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదే.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి జిల్లాను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పింది. కానీ గత 19 నెలల పాలనలో ఈ జిల్లాను పూర్తిగా విస్మరించింది. అందువల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని క్షమించరు.రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక మాటతప్పింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున తాత్కాలికంగా రెండు విడతల్లో కేవలం రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది.ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచిపోయింది. మరోవైపు కేంద్రం మాత్రం వేలకోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం కోసం పనిచేస్తోంది.మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీని ఆయా కంపెనీలకు చెల్లించి రైతులకు తక్కువ ధరకు ఎరువులు అందిస్తోంది. ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్రంలో మాత్రం బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు తరలిస్తూ ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమవుతోంది.కాంగ్రెస్ పార్టీ కేవలం కులాలు, మతాలతో రాజకీయం చేస్తోంది. ప్రజల సంక్షేమం వైపు అసలు దృష్టి లేదు.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ విడుదల చేసింది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇప్పుడు ఆ 42% బీసీ రిజర్వేషన్లలో 10% మతపరమైన ముస్లింల రిజర్వేషన్లను చేర్చే ప్రయత్నం చేస్తోంది.బీసీలకు న్యాయం చేయాలంటే నిజమైన 42% రిజర్వేషన్లను అమలు చేయాలి. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టంలేకనే, ఢిల్లీలో ధర్నాల పేరుతో నాటకాలు ఆడుతోంది కాంగ్రెస్.దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎప్పుడూ బీసీని ముఖ్యమంత్రిగా నియమించలేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసింది. నమ్మకద్రోహం చేసింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి బూత్ స్థాయి నాయకుడు ఐకమత్యంగా కృషి చేయాలి.

# పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలి

**న్యూఢిల్లీ** : ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని, వాటి పట్ల ప్రజలు విశ్వసనీయతను కోల్పోయారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశం అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

ఇవాళ ఈసీ ముందు ఆరేడు విషయాలు కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పాం. అందులో ఒకటి ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు అమెరికా లాంటి దేశాలు కానీ, యూకే, జర్మనీ, ఇటలీ కానీ, ఇంకా చాలా దేశాలు కొంతకాలం వరకు ఈవీఎంలను ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పటికీ, ప్రజల్లో వాటిపై విశ్వాసం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఈవీఎంలను రద్దు చేసి పేపర్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి దేశంలో ఈవీఎంల వల్ల నష్టం జరుగుతున్నది. మేం వేసిన వారికి ఓటు పడడం లేదని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలో ఈవీఎంలను పక్కనపెట్టి, పేపర్ బ్యాలెట్‌లను తేవాలని మా పార్టీ తరపున ఎన్నికల కమిషన్‌ను కోరాం. పేపర్ బ్యాలెట్ విధానాన్ని నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికల్లో అమలు చేయాలని కోరాం. ఆ తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ



పేపర్ బ్యాలెట్ విధానం అమలు చేయాలని మా పార్టీ తరపున కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పామని కేటీఆర్ తెలిపారు.

**ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..**

ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చే అడ్డగోలు హామీలు, తెలంగాణలో చూస్తే కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చినట్టు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి మభ్యపెట్టి గెలిచింది. ఈ విషయాలన్నింటిని ఈసీకి వివరంగా చెప్పాం. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకి రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండకపోతే తప్పకుండా ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా అధికారంలోకి వచ్చాక మోసం చేస్తే సభ్యత్వాన్ని రద్దు చేసే విధంగా, ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హులుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇండియాలో ఎన్నికల సంస్కరణలు రావాలి. ప్రజలను ప్రలోభ పెట్టుడుతున్న పార్టీలు, వంచిస్తున్న విషయాలపై చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు.

**కారు గుర్తును పోలిన సింబల్స్‌ను తొలగించాలని కోరాం..**

20 ఏండ్లుగా ఒక అంశంలో బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. కారు గుర్తును పోలిన సింబల్స్ దాదాపు 9 వరకు ఉన్నాయి. ఉదాహరణకు 2019 ఎన్నికల్లో భువనగిరిలో 5 వేల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలిచారు. తమ పార్టీ తరపున పోటీ చేసిన బూర నర్సయ్య ఓడిపోయారు. కారు గుర్తును పోలిన రోడ్డు రోలర్‌కు 27 వేల ఓట్లు వచ్చాయి. ఇలా ఎన్నో సందర్భాల్లో మా పార్టీకి తీవ్ర నష్టం జరిగింది. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో 14 స్థానాల్లో 6 వేల కంటే తక్కువ ఓట్లతో ఓడిపోయాం. కారు గుర్తును పోలిన గుర్తుల వల్లే నష్టం జరిగింది. ఈ సింబల్స్‌ను తొలగించాలని కోరాం. ఎన్నికల కమిషన్ రాష్ట్రాల్లో పర్యటించాలి. ప్రజలతో ఇంటరాక్షన్ అవ్వాలి అని కోరాం. సంస్కరణలు తీసుకురావాలని వివరంగా చెప్పాం. అన్ని సానుకూలంగా విన్నారు. ఈవీఎం ఓటింగ్ ప్రక్రియలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరాం. ఈవీఎంలను తొలగించాలని నొక్కి చెప్పామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## స్థానికత నిబంధనను 2028 నుంచి అమలు చేయండి

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు ఇంటర్ పరీక్షలను తెలంగాణలో రాయకపోయినా ఎంబీబీఎస్ ప్రవేశాలకు అనుమతివ్వాలి" అని మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయడానికి సీజేఐ సిద్ధమయ్యారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ... ధర్మాసనం అలాంటి ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు తమ వాదనలు వినాలని అభ్యర్థించారు. అందుకు సీజేఐ అంగీకరించారు. దీంతో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. "ఒక్కో ఎంబీబీఎస్ సీటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి ఖర్చుపెడుతోంది. ఆ ప్రయోజనాలను స్థానికంగా చదివిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు కల్పించాలన్న ఉద్దేశంతోనే వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాలన్న నిబంధన తీసుకొచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డీని అనుసరించే ఈ నిబంధన తీసుకొచ్చాం. కర్ణాటక, అస్సాం, హరియాణాల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి" అని అభిషేక్ సింఘ్వీ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి హాజరై అంతర్రాష్ట్ర బదిలీలకు అవకాశం ఉండే అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, న్యాయమూర్తులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, సైనిక దళాలు, పారామిలిటరీ దళాల్లో పనిచేసేవారి పిల్లలకు ఈ నిబంధన నుంచి వెసులుబాటు కల్పిస్తామని హామీ పత్రాన్ని ధర్మాసనానికి సమర్పించారు.

**విద్యార్థులను ముందే హెచ్చరించాలి: సీజేఐ**

రాష్ట్ర ప్రభుత్వ వాదనలపై జస్టిస్ గవాయ్ పలు ప్రశ్నలు సంధించారు. "రాష్ట్రంలో పుట్టిన/పదో తరగతి వరకు చదివిన/తల్లిదండ్రులు ఇక్కడే శాశ్వత నివాసం ఉన్న విద్యార్థి వేరే రాష్ట్రాల్లో ఇంటర్ చదివారన్న కారణంతో ప్రవేశాలను నిరాకరించవచ్చా? జేఈఈ, నీట్ శిక్షణ నిమిత్తం రాజస్థాన్‌లోని కోటాకు దేశం నలుమూలల నుంచీ విద్యార్థులు వెళుంటారు. అలా వెళ్లినవారి పరిస్థితి ఏంటి? ఉదాహరణకు తెలంగాణకు ఐఏఎస్ అధికారి డిప్యుటేషన్‌పై దిల్లీకొచ్చినప్పుడు ఆయన కుమారుడు దిల్లీలో ఇంటర్ చదివాడని పక్కన పెట్టేస్తారా? అకస్మాత్తుగా తెచ్చిన నిబంధన గురించి తెలియని విద్యార్థులు వేరే రాష్ట్రంలో చదువుకోవడానికి వెళితే అక్కడా, ఇక్కడా స్థానికులు కాకుండా పోయే ప్రమాదముంది. ఇలాంటి నిబంధనతెలియక విద్యార్థులు ఇబ్బందిపడటాన్ని మేం అంగీకరించం. ఇలాంటి విషయాల్లో విద్యార్థులను ముందే హెచ్చరించాలి. తల్లిదండ్రులకు స్తోమత ఉన్నప్పుడు పిల్లలను మంచి చదువుల కోసం దుబాయ్, లండన్, అమెరికాకు పంపొచ్చు. వారంతా ఇక్కడివారే అయినా కేవలం రెండేళ్లు బయట చదివారన్న కారణంతో ఎలా కాదంటారు? అందువల్ల కావాలనుకుంటే 2028 నుంచి స్థానికత నిబంధనను అమల్లోకి తీసుకురండి" అని జస్టిస్ గవాయ్ సూచించారు.

## తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేను

**ఢిల్లీ:** తన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారన్నారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేనంటూ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం తనకు తెలియదన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. తాను మొదటి నుంచి ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీలో ఉన్నానన్నారు. మంత్రి వర్గంలో నేనొక సీనియర్ మంత్రినని.. నేనెప్పుడూ తన మంత్రి పదవి కోసం ఢిల్లీ రాలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్ట్రీమ్ లైన్ చేసుకుంటూ వెళ్తున్నారని మంత్రి అన్నారు. కాగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తానన్నారు. మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైన పోతా" అంటూ వ్యాఖ్యానించారు. "ఎల్‌బీ నగర్ నుంచి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేది. మునుగోడు ప్రజల కోసం నేను మంత్రి పదవి వదులుకున్నాను. ..నేను పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానన్నారు. భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించినప్పుడు కూడా మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల ఆలోచన. పదవులను అడ్డుపెట్టుకొని సంపాదించే వాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవి అడగట్లేదు" అంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు.

ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు.

**బాలికలకు సైకిళ్ల పంపిణీ..**

ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## 60 కోట్ల పెన్షన్ రికవరీ

-మొదటిపేజీ తరువాయి

ఏకంగా 60 కోట్ల రూపాయల పింఛను మొత్తాన్ని రికవరీ చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. మరి ఎందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఆదేశించింది.. ఎవరి పింఛన్లు రికవరీ చేయనున్నారు అనే వివరాలు మీకోసం..చనిపోయిన వారికి మంజూరు చేసిన పింఛన్లను రికవరీ చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంవత్సర క్రితం చనిపోయిన పింఛనుదారులకు కూడా చేయూత పెన్షన్లు అందజేశారు. ఈ క్రమంలో పోయిన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఇలా 28 వేల మందికి రూ.60 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్టు గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సంస్థ (సెర్ప్) తాజాగా గుర్తించిందిచేయూత పింఛన్లు అందుకుంటూ మరణించిన పలు విభాగాల లబ్ధిదారుల వివరాలను వారి కుటుంబ సభ్యులు అధికారులకు తెలియజేయలేదు. దీంతో సంవత్సర కాలంగా చనిపోయిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర కేటగిరీ లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. అందువల్లే ఈ సమస్య ఎదురయ్యిందని అధికారులు తెలిపారు. ఈ లబ్ధిదారుల్లో కొందరికి నెలకు రూ.2,016, దివ్యాంగులకు నెలకు 4,016 రూపాయల చొప్పున సంవత్సర కాలం పాటు ప్రతి నెల వారి ఖాతాలో జమ చేస్తూ వస్తున్నారు. తాజాగా ఈ విషయం వెలుగులోకి రావడంతో.. సదరు పింఛన్‌దారుల కుటుంబీకుల నుంచి ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు.దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన లబ్ధిదారులు పేరు మీద జమ అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులు.. చనిపోయిన వారి బ్యాంక్ డెబిట్ కార్డులను ఉపయోగించి.. ఏటీఎంల నుంచి డబ్బు డ్రా చేసినట్లుగా అధికారులు గుర్తించారు. దీంతోపాటుగా మరణించిన 28 వేల మంది పింఛనుదారుల పేర్లను జాబితా నుంచి తొలగించిన్లుగా అధికారులు ప్రకటించారు. అలానే వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి.. మరణించిన వారి భార్య లేదా భర్తకు పెన్షన్ అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.పింఛన్ల జారీలో మోసాలను అరికట్టడానికి.. సమస్యలను తొలగించడానికి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గత నెల అనగా జులై 29 నుంచి జులై పింఛన్ పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్

**డెహ్రాడూన్ :** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని ధరలీ గ్రామంలో జరిగిన భారీ క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వరదలు వచ్చాయి. మట్టిపెళ్లలు విరిగిపడి ధారాలి అనే గ్రామంలోని ఇళ్లు, హోటళ్లు, హోమ్‌స్టేలను తుడిచి పెట్టేశాయి. ఈ ఘటన ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో సంభవించింది, దీనివల్ల గ్రామంలో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన భయానక వీడియోలను భారత సైన్యం విడుదల చేసింది. ఆగస్టు 5 మంగళవారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలోని హర్సిల్ సమీపంలోని ధరలీ గ్రామంలో, ఖీర్ గంగా నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో ఈ క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ధరలీ గ్రామం గంగోత్రికి సమీపంలోని ఒక ముఖ్యమైన స్టాప్‌ఓవర్ గ్రామం, ఇక్కడ అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మరియు హోమ్‌స్టేలు ఉన్నాయి. ఈ ఘటన వల్ల భారీ వరదలు , మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల గ్రామంలోని ఇళ్లు, దుకాణాలు , రోడ్లు పూర్తిగా నాశనమయ్యాయి. 20-25 హోటళ్లు మరియు హోమ్‌స్టేలు వరదల్లో కొట్టుకుపోయాయని చెబుతున్నారు. అందులో పర్యాటకులు ఎంత మంది ఉన్నారు అన్నదానిపై ఇంకా సమాచారం లేదు. వంద మంది వరకూ ఉండవచ్చని అంటున్నారు. గ్రామంలోని అనేక ఇళ్లు, దుకాణాలు, మౌలిక వసతులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత సైన్యం సూర్య కమాండ్ స్థానికులు రికార్డ్ చేసిన వీడియోలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. భారత సైన్యం ఐబెక్స్ బ్రిగేడ్, హర్సిల్‌లోని సైనిక శిబిరం నుంచి వెంటనే బయలుదేరి, ధరలీ గ్రామంలో రెస్క్యూ ఆపరేషన్స్ ప్రారంభించింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ నుంచి 16 మంది సభ్యుల బృందం , 12వ బెటాలియన్ నుంచి మరో బృందం రెస్క్యూ కార్యకలాపాల కోసం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకు 60 మందికిపైగా గల్లంతు అయ్యారని.. పేర్కొంటున్నారు. వీరిలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో తెలియలేదు. ఉత్తరకాశిలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్ గఢ్ నీటి మట్టం పెరగడం వల్ల, ధరాలిలో అపారనష్టం వాటిల్లిందని.. దీంతో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్, సైన్యం, ఇతర విపత్తు ప్రతిస్పందన బృందాలు సంఘటన



స్థలంలో సహాయ కార్యకలాపాలలో నిమగ్నమయ్యాయని.. ఉత్తరకాశి పోలీసులు తెలిపారు. ఉత్తరకాశిలో క్లౌడ్ బరస్ట్ సంఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆందోళన వ్యక్తంచేశారు. "ఉత్తరకాశిలోని ధరాలిలో క్లౌడ్ బస్ట్ సంఘటన గురించి నాకు సమాచారం అందింది? మేము ప్రజలను రక్షించడానికి కృషి చేస్తున్నాము. జిల్లా యంత్రాంగం అధికారులతో మాట్లాడాను." అని పుష్కర్ సింగ్ ధామి అని పేర్కొన్నారు. ఏపీలోని తిరుపతిలో ఉన్న ఆయన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. "ధరాలి (ఉత్తరకాశి) ప్రాంతంలో మేఘావృతం కారణంగా భారీ నష్టం సంభవించిందనే వార్త చాలా విచార కరం.. బాధాకరం. ాఆఖీఈ, ఔఆఖీఈ, జిల్లా యంత్రాంగం, ఇతర సంబంధిత బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నాయి. ఈ విషయంలో, నేను సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నాను.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ నుంచి మూడు బృందాలు, యు రెండు అదనపు బృందాలు షాస్త్రధర్ ఎయిర్‌స్ట్రిప్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఘటనను "అత్యంత బాధా కరం" అని స్పందించారు. రెస్క్యూ కార్యకలాపాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు చీలో పోస్ట్ చేశారు. ఆయన సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం ధామితో ఫోన్‌లో మాట్లాడారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 10 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది

# కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మహిళా సైనికురాలు

**చెన్నై:** ఓ మహిళా సైనికురాలు కన్నీరుమున్నీరలయ్యేలా విలపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'తాను దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తుండగా.. తన ఇంట్లో దొంగతనం జరిగిందని వాపోయారు. అగంతకులు తన పెళ్లికోసం కొనుగోలు చేసిన బంగారంతో పాటు ఇతర ఖరీదైన వస్తువులు దోచుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. తమిళనాడులోని నారాయణపురం గ్రామానికి చెందిన కళావతి జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా.. జూన్ 24న నారాయణపురం తన గ్రామంలోని ఇంట్లో దొంగతనం జరిగింది. ఇదే విషయాన్ని కన్నీటి పర్యంతం అవుతూ ఓ వీడియో తీశారు. ఆ వీడియోలో వ్యవసాయం నిమిత్తం నాతల్లిదండ్రులు పొలానికి వెళ్లారు. ఆ సమయంలో అగంతకులు నా ఇంటి తాళం పగలగొట్టి, నా పెళ్లి కోసం దాచుకున్న ఆభరణాలన్నీ దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజైన జూన్ 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు.



కానీ జూన్ 25న ముఖ్యమంత్రి భద్రతా విధుల్లో ఉన్నారని ఎవరూ దర్యాప్తుకు రాలేదు. తర్వాత వేలిముద్రలు సేకరించి జూన్ 28న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు'అని కళావతి వీడియోలో పేర్కొన్నారు. ఆ వీడియో వైరల్‌గా మారింది. సైనికురాలి వీడియోను తమిళనాడు బీజేపీ నేత అన్నామలై షేర్ చేస్తూ డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని కాపాడే సైనికురాలి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అయితే,ఆ వీడియోపై వెల్లూరు జిల్లా పోలీసులు స్పందించారు. జూన్ 24న కళావతి తండ్రి కుమారసామి తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, కళావతి పెళ్లి కోసం పక్కన ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.50,000 నగదు, ఒక పట్టు చీర దొంగతనం జరిగింది. జూన్ 25న భారతీయ న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, వేలిముద్రల నమూనాలు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించామని పోలీసులు తెలిపారు. అనుమానితుల సెల్‌ఫోన్ కాల్ డేటా రికార్డులను తిరిగి పొందడానికి వారు టవర్ డంప్ టెక్నాలజీని కూడా ఉపయోగించారు. జూన్ 29న, ఫిర్యాదుదారుడు తన ప్రకటనను సవరించి దొంగిలించబడిన ఆభరణాల బరువు 22.5 తులాలని చెప్పినట్లు తెలిసింది. ఈ వివాదంలో నిజమెవరిదో తేలాలంటే, విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

# 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ



అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

# ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

**కీవ్:** రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయని వ్యాఖ్యానించారు. వీరందరిపై తమ సైన్యం పోరాటం చేస్తోందని జెలెన్‌స్కీ చెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా ట్విట్టర్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి. ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు. చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్తాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా దేశ దళాలు గుర్తించాయి. ఇందుకు ఉక్రెయిన్ సైన్యం నుంచి ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే, వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. మరోవైపు.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ ఖండించింది. ఆయన ఆరోపణలు నిరాధారమైనవి అం టూ పాక్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెలెన్‌స్కీ ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో వీటిపై తగిన ఆధారాలు చూపించేందుకు ఉక్రెయిన్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇక, ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరపున చైనా పౌరులు పాల్గొంటున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే,



వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది. మరోవైపు.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించింది. రష్యాకు ఆయుధాలను, సైనికులను పంపిస్తోంది.

## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం?రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023-24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024-25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

## యూపీఐ రికార్డు...

**ముంబై :** జిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావాదేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా, వాటి మొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు. యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్నప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్, ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థలు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత



జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకుడు సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా ఆయన పనిచేశారు. ఆయన జమ్ము కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలోనే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ఆ తర్వాత ఆయన గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. తర్వాత అక్టోబర్ 2022 వరకూ మేఘాలయ గవర్నర్‌గా పని చేశారు. సత్యపాల్ మాలిక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. కిష్టార్‌లోని కిరు జలవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రం టెండర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కోసం పటేల్ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన ఫైల్‌ను ఆమోదించేందుకు రూ.300 కోట్లు లంచం తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.


# చేతలు మరిచి మాటలకే పరిమితమైన కాంగ్రెస్ పాలన

**మణుగూరు, ఆగస్టు 05 సామాన్యుడి అస్త్రం:**

మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్,ఆదర్శ నగర్ గ్రామాల్లో జూలై 23 తేదీన వరదలు వల్లా నీట మునిగిన ఇండ్లు పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు కనీసం ఈరోజు వరకు బ్లీచింగ్ పౌడర్ , దోమల మందు పిచికారి చేయలేదని ఇంటి యజమానులు తెలిపారు. మణుగూరు మండలంలో వరదలు వచ్చినప్పుడల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు నటిస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తారే తప్ప ఆ తర్వాత మళ్లీ కంటికి కనపడరని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేసారు. మణుగూరు మండలంలో 2024 సెప్టెంబర్ ఒకటో తేదీన వరదలు వచ్చినప్పుడు సుమారు రెండు వేల ఇళ్లు నీట మునగడం జరగ్గా, అందుకు ప్రభుత్వం 16500 రూపాయలు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. మండలంలో తిరిగి 2025 సంవత్సరం జూలై 23 తేదీన మళ్ళీ వరదలు వచ్చాయని, అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేసినట్టు ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే కానీ నివారణ చర్యలు శూన్యమని ఆరోపించారు. మణుగూరు మండలంలో కట్టు వాగు, మేట్ట వాగు,కొడిపుజ్జుల వాగుల్లో పూడిక తీయడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులు 2021-2025 వరకు కోటి ఆరు లక్షల ఆరవై తొమ్మిది వేల రూపాయలు మంజూరు చేసిందని, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాగులు, కాలువలు, డ్రైనేజీల పూడిక తీతల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెతలా పరిస్థితి ఉందన్నారు. వరదలు వచ్చినప్పుడల్లా ఇళ్లు నీట మునగడం వల్ల ప్రజలకు ఎంత ఆస్తినష్టం జరుగుతుందో ఒక్కసారి ఆలోచించాలని అధికారులను కోరారు.








Subject: Complaint Regarding Improper Desilting Works, Poor-Quality Road & Drainage Construction and also laying CC Roads & Drainages which are already held and on that road itself laying again CC Road for gaining income for contractor and Request for Strict Action Against the Contractor

Respected Sir/Madam,

I, Palvancha Durga, former ZPTC Member of Manuguru, would like to bring to your kind notice the grave negligence and substandard execution of public works currently taking place within the limits of Manuguru Municipality.

During this monsoon season, and similar to last year, the desilting works in major drains such as Kattuvagu, Kodipunjula Vagu, and Mettuvagu have not been executed properly. This irresponsible and incomplete execution of the silt removal led to severe waterlogging, with floodwaters entering residential areas during the rainy season. As a result, families across the municipality suffered significant property damage and distress. In fact, last year, the government had to compensate affected families with ₹16,500 each due to this very reason.

Unfortunately, despite such past experiences, the desilting work this year has



I invite attention to the references cited, wherein Sri. Palvancha Durga, R/o H.No.8-1-61/2c, Balaji Nagar, Manuguru Municipality Village of Manuguru Mandal has submitted a representation and Request for Complaint regarding improper desilting works poor-quality road & drainage construction and also laying cc roads & drainages which are already held and on that road itself laying again cc road for gaining income for contractor and request for strict action.

I enclose herewith a copy of application and take necessary action as per rules and submit action taken report to this office and the same is inform to the petitioner also.

(Encl: As above)

Yours faithfully,
Sd/-D.Venugopal,
for Collector,
Bhadradri Kothagudem.

//Attested//
Superintendent(OSD)

మణుగూరు మండలంలో కట్టు వాగు ,మెట్ట వాగు, కోడిపుంజుల వాగు, సైడ్ డ్రైనేజీ, ఆక్రమించిన వారి పై ఎన్నో సార్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పిఓ, భద్రాచలం ఆర్డిఓ, తహశీల్దార్ మణుగూరు, మున్సిపల్ కమిషనర్ లకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు, అధికారులు స్పందించి డ్రైనేజీలు కాలువలు వాగుల్లో పూడికలు పూర్తి స్థాయిలో తీయించాలని అదే విధంగా సైడ్ డ్రైనేజీ కబ్జా చేసి నిర్మించిన భవనాలు ప్రహరీ గోడలు తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ హై కోర్టు ఆశ్రయించి కబ్జాలు చేసి ఆక్రమించిన భవనాలు ప్రహరీ గోడలు కూల్చడానికి ఆర్డర్ తీసుకుని వస్తాను అని చెప్పారు.

# నిన్న అలా ..నేడు ఇలా..





**బూర్గుల కుటుంబంపై కుల సంఘాల ఎఫెక్ట్...**
**దెబ్బకు దిగి వచ్చిన బూర్గుల కుటుంబం...**
**తాతలు ప్రజా సంక్షేమని కోరుకుంటే... వారసులు ట్రెండ్ మారిందని ఆస్థిలో వాటాను కోరుకున్నారు...**
**తీరా సీపీఎం ప్రజా సంఘాలు మీడియా ఎంట్రీతో బూర్గుల వారసుల వ్యవహారం సద్దుమనిగింది...**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్**

నిన్న దళితులను చిన్న చూపు చూస్తూ బూర్గుల కుటుంబం తాతల నాటి వారాసత్వ సంపదను తమదిగా భావించి దళితులను చిన్న చూపు చూసి వారిపై జరిపిన ధమాన ఖండాకు నిరసనగా నేడు రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో జరిగిన ఘటనపై స్పందిస్తూ సీపీఎం ధర్మ సమాజ్ పార్టీ ఎంఆర్పియస్ తో పాటు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఎంట్రీతో బూర్గుల కబ్జా వ్యవహారం సద్దుమనిగింది. బూర్గుల రామకృష్ణారావు, నర్సింగ్ రావు కుటుంబంలో ఎవరు కూడా భూములు దానం చేశారే తప్ప ఆక్రమించలేదు. ఈ భూమిలో మొక్కలు పెంచి ఉద్యానవనంగా మార్చాలి అన్నది లక్ష్యం అంతే తప్ప దళితుల మార్గాన్ని ఆక్రమించడం కాదు.. ఉద్యానవనం గా మారుస్తాం.. కంచెను వెంటనే తొలగిస్తాం.. అని బూర్గుల నర్సింగరావు సోదరి సుమన హామీ ఇచ్చారు.బూర్గుల గ్రామంలో దళితులు నివాసం ఉండే ప్రాంతంలో భూమికి కంచవేసి వారిని నడవకుండా చేసిన వైనంపై మీడియాలో వచ్చిన కథనాన్ని అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రామాన్ని టిఎమ్ఆర్పిఎస్ నాయకుడు జంగయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, షాద్ నగర్ కమ్యూనిస్టు నాయకులు ఎన్.రాజు, కెవిపిఎస్ నాయకులు సామెల్, తదితరులు గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అయితే విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకున్న బూర్గుల నర్సింగరావు సోదరి, గ్రామ మాజీ ఎంపీటీసీ సుమన మీడియాతో మాట్లాడారు. ఈ కంచెను వెంటనే తొలగిస్తున్నట్లు ప్రకటించారు. తమ సోదరుడు నరసింహారావు అక్కడి తమ భూమిలో చెట్లు పెంచి ఉద్యానవనంగా మార్చాలని అన్నది వారి లక్ష్యం తప్ప దళితులు నిత్యం ప్రయాణించే మార్గాన్ని ఆక్రమించడం వారి ఉద్దేశం కాదని వారసులు ఒప్పుకున్న వేల సంచలనంగా మారిన బూర్గుల వ్యవహారం సద్దుమనిగింది. దీనివల్ల గతంలో రైతు భవనానికి, గ్రంథాలయానికి తాము భూమి ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా తాను అడగగానే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ నుంచి 500 గజాల స్థలాన్ని ఇచ్చారని అన్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటి ఉద్యానవనంగా మారుస్తామని ఆమె స్పష్టం చేశారు. దానికి తన పెదనాన్న పెద్దమ్మలైన రామకిషన్ రావు, అనంతలక్ష్మి, లీలా దేవి పేర్లను పెడతామని పేర్కొన్నారు. దళితులకు జరిగిన ఈ అసౌకర్యం పట్ల తాను బాధపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటివి అనరావృతం కావని ఆమె స్పష్టం చేశారు..

**కంచెను తొలగించిన దళిత సంఘాల నాయకులు..**

బూర్గుల గ్రామంలో జరిగిన ఈ సంఘటనను పరిశీలించడానికి టిఎంఆర్పిఎస్ నాయకుడు జంగయ్య, కాంగ్రెస్ నాయకుడు సోలిపూర్ అనిల్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య శ్రీశైలం బిక్షపతి తదితరులు గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో ఎన్నో ఏళ్ల క్రితం ఈ స్థలాన్ని గ్రామ ఖండానికి ఇచ్చారని ఇప్పుడు దురుద్దేశంగా దళితులను నడవకుండా రహదారులు మూసి వేయడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. దళితులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు బూర్గుల నర్సింగరావు సోదరి మాజీ ఎంపిటిసి సుమన కూడా ఈ అంశాన్ని సున్నితంగా చెప్పడం ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందంటే తీసివేయాలన్న నిర్ణయం తీసుకోవడంతో వెంటనే గ్రామస్తులు దళిత సంఘాల నాయకుల అండతో కంచెను తొలగించారు.. ఇలాంటి ఘటనలు మరోమారు షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పునరావృత్తము కాకుండా గ్రామస్థులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఇలాంటి వాటికీ చరమ గీతం పాడేలా చర్యలకు ఉపక్రమించాలని దళితులపై ధమాన ఖండా వంటి అంశాలకు చెక్ చెప్పాలని కోరుకుందాం.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటయ్య గౌడ్ శ్రీహరి హరికృష్ణ ఎల్లయ్య, రమేష్, శంకర్, రామకృష్ణ, చిన్ని కృష్ణ, పెద్ద కృష్ణ, రామచందర్,పాండు, ఆంజనేయులు,శ్రీశైలం, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల గ్రామాన్ని సందర్శించిన కెవిపిఎస్ జిల్లా బృందం..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్**



దళితుల ఇండ్లకు అడ్డంగా వేసిన కంచను తొలగించిన దళిత సంఘలు సామాజిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోడ సామేలు గారు మాట్లాడుతూ హైదరాబాదు పూత పెట్టు దూరంలో ఉన్న బూరుగుల గ్రామానికి చెందిన దళితులు ఇల్లు నిర్మించుకొని సంవత్సరాల పాటు అక్కడే జీవిస్తున్న వారు పోకుండా అదే గ్రామానికి చెందిన బూరుగుల నర్సింగ్ రావు కుటుంబీకులు గారికి అడ్డంగా కంచె వేయడం నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూ కులం పేరుతో దూషించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని దళితులకు అండగా పోలీస్ యంత్రాంగం రెవిన్యూ రంగం ఉండాలని కోరారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎంపీటీసి సుమన దళితులకు అడ్డంగా వేసిన కంచెను తొలగిస్తున్నానని వచ్చి అందరి ముందు తొలగించడం జరిగింది. మానవత దృక్పథంతో బూర్గుల సుమన చెప్పడం చాలా సంతోషకరం అన్నారు. దళిత బస్తికి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఉద్యానవనం పార్కు నిర్మిస్తామని చెప్పారు. నాయకులు కెవిపిఎస్ నాయకులు ఉద్యానవనం సంబంధించిన చెట్లను ఫారెస్ట్ డిఆర్డిఏ అధికారులతో మాట్లాడి పంపిస్తామన్నారు ఆ గ్రామానికి చెందిన ప్రజలందరూ సంతోషించారు రంగారెడ్డి జిల్లాలో ఎక్కడైనా రోడ్ల సమస్య డొంకల సమస్య ఉన్నట్లయితే బూర్గుల సుమన లాగా సహోదయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కెవిపిఎస్గా కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య ఎం అశోక్ సిఐటియు నాయకులు రాజు శ్రీను దళిత సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ శ్రీకాంత్ టిడిపి మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఫరూఖ్ నగర్ మండల వైస్ ఎంపీపీ మౌనిక హరి కృష్ణ గౌడ్ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బిక్షపతి మాల మహానాడు నాయకులు మహేష్, శ్రీను, శేఖర్, గ్రామస్తులు రామకృష్ణ, శివకుమార్, నరసింహులు, జంగయ్య, సురేష్ సాయి, శంకర్, శ్రీహరి,శివ,అనిలు, ఆకాష్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొని ఆ గ్రామానికి చెందిన దళితులకి భరోసాని ఇచ్చారు..

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్..


**పదకొండు కేసుల్లో నిందితుడు**
**నాలుగు వాహనాలు స్వాధీనం**
**మీడియాకు వివరాలు వెల్లడించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**




**సామాన్యుడి అస్త్రంషాద్ నగర్.**

ఇండ్లు, దుకాణాల ముందు తాళాలు వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను టార్గెట్ గా చేసుకుని ఎవరు చూడని సమయంలో వాటిని దొంగిలిస్తున్న దొంగను షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమండ్ కు తరలించారు. షాద్ నగర్ ఎసిపి లక్ష్మీ నారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన నర్సింలు జూన్ 19న తన స్పెండర్ బైక్ ను షాద్ నగర్ పట్టణ బస్టాండ్ కొరియర్ ఆఫీస్ పక్కన పార్క్ చేశాడు. తిరిగి జూన్ 21న వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు ఆగస్టు 4న సాంకేతిక ఆధారాల సహాయంతో కొత్తూరు మండలం ఇనుములనర్వ గ్రామానికి చెందిన నిందితుడు కొర్ర వినోద్ ను అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడు ఇండ్లు, దుకాణాల ముందు తాళాలు వేసి ఉన్న వాహనాలను ఎవరు చూడని సమయంలో హ్యాండిల్ విరగగొట్టి దొంగిలిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఈ తరహాలోనే షాద్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు పోలీసులకు తెలిపారు. గతంలో కూడా నిందితులపై ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 4, ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, కొత్తూరు పిఎస్ పరిధిలో 4, అఫ్జల్గంజ్ పిఎస్ పరిధిలో 2 ఇలా మొత్తం 11 కేసుల్లో దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. నిందితుడి వద్ద నుండి నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకునీ అతన్ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఎస్ఐ శివారెడ్డి క్రైమ్ టీం రవీందర్ సంతోష్ కరుణాకర్ జాకీర్ రాజు లు కేసు చేదంలో చాకచక్యంగా వ్యవహరించినట్లు ఉన్నతాధికారుల ద్వారా వారికి తగిన రివార్డును అందించడం జరుగుతుందని తెలిపారు..

## అందె బాబయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి రోగులకు పాలు బ్రెడ్డు పండ్ల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :**

సేవలో ఆదర్శంగా నిలుస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సత్భావన కలిగిన వ్యక్తిత్వం కలిగిన అందె బాబయ్య కి జన్మదిన శుభాకాంక్షలు.అందె బాబయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహార పదార్థాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోగుల మానసికంగా ధైర్యాన్ని పెంపొందించేందుకు, ఆరోగ్యపరంగా ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, అభిమానులు, బీజేపీ కార్యకర్తలు కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయగా, అందుకు స్పందించిన రోగులు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. బాబయ్య దీర్ఘాయుష్మడై, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు అందె రాజు, అందె నర్సింలు, అందె రాఘవేంద్ర, పిట్టల సురేష్, పసుపుల ప్రశాంత్, బోయ శంకర్, శంకర్ నాయక్, వినోద్ కుమార్, శివ శంకర్, రవి నాయక్, సంగెం శ్రీకాంత్, శ్యామ్ సుందర్, రాఘవేంద్ర గౌడ్, అంజయ్య గౌడ్, నరసింహ ముదిరాజ్, తిరుపతి, పరమేశ్, చిన్న రఘు, శివ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9ని విజయవంతం చేయగలరు

**మణుగూరు మండలం ఆదివాసీ జేఏసీ పిలుపు**

**మణుగూరు, ఆగస్టు 05 సామాన్యుడి అస్త్రం:**



రాబోయే ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలంలోని ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో నృత్య కళాకారులతో కొమ్ము డాన్స్ లతో భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించుకుంటూ అంబేద్కర్ సెంటర్లోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో స్మరించుకోవడం జరుగుతుంది. ఆదివాసీల హక్కులను వీరుల యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ.. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాల తో ఈ యొక్క కార్యక్రమం ఉంటుందని తెలియజేస్తూ, గతంలో ఎంతో ఘనంగా ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని, అలాగే ఈసారి కూడా భారీగా ఆదివాసీలతో కల నృత్య బృందంతో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజే యడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఆదివాసి సంఘాలు ఆదివాసీ ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు, ఆదివాసీ మేధావులు రాజకీయ నాయకులు, మరియు పాలకులు అందరూ కూడా సహకరించి ఈ యొక్క ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న నాడు విజయవంతం చేయవలసిందిగా మణుగూరు ఆదివాసీ జేఏసీ పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడె రవికుమార్ దొర, ఉపాధ్యక్షుడు పూనెం రమేష్, గనిబోయిన ముత్తయ్య, ఇర్ప రవి, మరియు ఆదివాసీ సేన రాష్ట్ర నాయకుడు కొమరం అనిల్ కుమార్, వజ్జ జ్యోతిబసు, కుంజ రామకృష్ణ, మరియు మందారి కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నర్సరీ చెట్లను పాడుబడ్డ బావిలో పడేసిన వైనం..

**గుట్టుచప్పుడు కాకుండా నర్సరీ మొక్కలను తరలించిన అధికారులు**

**ప్రజాధనం దుర్వినియోగం**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం ఆశించిన స్థాయిలో ఎక్కడ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీల వారీగా వన నర్సరీ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా మొక్కలను పెంచే కార్యక్రమానికి పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టింది. కానీ కొంతమంది అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా మొక్కలను పాడుబడ్డ బావి పాలు చేస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీలో పంచాయతీ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా నర్సరీ మొక్కలను పాడుపడ్డ బావిలో పడేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒక మొక్కను పెంచాలంటే అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది.. కానీ అధికారులు అవేమీ పట్టించుకోకుండా మొక్కలు చనిపోయాయంటూ నేరుగా పాడుపడ్డ బావికి తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీకి ఎన్ని మొక్కలు అవసరం ఉన్నాయో.. మందస్తు ఎలాంటి ప్రణాళిక లేకుండా మొక్కలను పెంచడం తోనే ఇలాంటి దుస్థితి ఏర్పడుతుందని వివరించారు. రైతులకు ఉపయోగపడు మొక్కలను పెంచితే కొంతమేరకు ప్రయోజనం ఉండే అవకాశం ఉంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తప్పిదాలతోనే మొక్కలు పాడుబడ్డ బావి పాలు అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.



**ఇప్పటి మొక్కలు కాదు రెండేళ్ల క్రితం మొక్కలు పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి**

పాడుబడ్డ బావిలో వేసిన మొక్కలు ఇప్పటివి కావని.. రెండు సంవత్సరాల క్రితం మొక్కలను అవి చనిపోవడంతోనే బావిలో పడవేయడం జరిగిందని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి తెలిపారు. నర్సరీలో మొక్కలను పెంచేందుకు స్థలం లేకపోవడంతోనే చనిపోయిన మొక్కలను తీసుకువెళ్లి అక్కడ వేయడం జరిగిందని వివరించారు.గ్రామపంచాయతీ చిన్నగా ఉండటంతోనే టార్గెట్ ఎక్కువగా ఇస్తుండటం వల్ల కొంత నష్టం జరుగుతున్న మాట వాస్తవమే నాని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీలకు ఎలాంటి టార్గెట్ ఇస్తున్నారో అదే తరహాలో చిన్న గ్రామపంచాయతీలో కూడా టార్గ ఇస్తుండటం మూలంగానే కొంత ఇబ్బంది ఎదురవుతుందని తెలిపారు.

# ప్రజా గాయకుడు ప్రజాయుద్ధనౌక గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయాలి.

**తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ రాక.**
**ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్**
**తెలంగాణ కళాకారుల సామక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శనిగరం బాబ్జి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ.**



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హుజరాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో ఈనెల తేదీ 08 రోజున ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామచ భరత్ పిలుపునిచ్చారు.ఈనెల 8 తేదీ రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న ప్రజాయుద్ధ నౌక గద్దర్ రెండవ వ వర్ధంతి సభకు ప్రజలు వేలాదిగా గద్దర్అభిమానులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. జమ్మికుంట పట్టణంలో రామంచ భరత్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తాడిత పీడిత ప్రజల కోసం కాలుకు గజ్జ కట్టి గోసి గొంగడేసి ఆడుతూ పాడుతూ తన జీవితం ప్రజలకే అంకితం చేసిన గద్దర్ కు ఘన నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం తో పాటు ప్రజా వాగ్గేయకారులు బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ప్రజా గాయకులు గర్జన ప్రముఖ గాయకులు వడ్లకొండ అనిల్ కుమార్, వర్కాపురం రవికుమార్, ప్రముఖ వాగ్గేయకారుడు ఢిల్లీ తో పాటు స్థానిక కళాకారులు అంబాల ప్రభు పుల్ల వెంకన్న మోరే సంపత్ ఎండి రహీం దొగ్గల శ్రీధర్ యోగానంద్ మారముల్ల ఆనందం తుమ్మలపల్లి రాజు గొల్లపల్లి శ్రీకాంత్ వేల్పుల విజయేందర్ శనిగరం రవి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారుల చే గద్దర్ కు ఆటపాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి సిటీ కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున కళాకారులు గద్దర్ ఆటపాటలతో ర్యాలీగా వెళతామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి కవులు రచయితలు గాయకులు మేధావులు ప్రజా సంఘాల నేతలు గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భరత్ విజ్ఞప్తి చేశారు.

# పేద విద్యార్థికి పెద్ద కష్టం.. చదువుల్లో టాప్ - ఆర్థికంగా వీక్

**పై చదువుల కోసం ఆర్థిక సహాయం కోసం అర్థిస్తున్న విద్యార్థి.**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి తనకు విద్యపై ఉన్న మక్కువతో కష్టపడి చిన్ననాటి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్నిట్లోనూ గొప్ప మార్కులు సాధించాడు. అంతటితో చదువుపై తన ఇష్టాన్ని వదులుకోక జెఈఈ మెయిన్స్ లో 96.09 శాతంతో ఉత్తీర్ణత సాధించి, జెఈఈ లో 4797 ర్యాంక్ సాధించాడు. ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నప్పటికీ ఆ పేద విద్యార్థికి పై చదువు చదవాలంటే పెద్ద కష్టం వచ్చి పడింది. ఇప్పుడు ఆ విద్యార్థికి ఎవరైనా అండగా నిలిచి ఆర్థిక సహాయం చేస్తే గొప్పగా చదివి మరికొంతమందికి సహాయం చేస్తానంటున్నాడు. తనను ఆర్థికంగా ఆదుకొని తన విద్యాభ్యాసానికి సహాయపడాలని రెండు చేతులెత్తి మొక్కుతున్నాడు. ఆయన కుటుంబం సైతం తమ కుమారునికి సహాయం అందించే ఆపన్న హస్తాల కోసం ఎదురుచూస్తున్నాయి. హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన నీరటి అశోక్ లత



దంపతుల కుమారుడు రిషి. తల్లిదండ్రులు కూలీ చేసుకుంటూ తమకుమారున్ని చదివించారు. అశోక్ కి తన కుమారుని చదివించే స్తోమత లేకపోవడంతో చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. చదువుపై ఉన్న ఇష్టంతో రిషి గొప్పగా చదివి పదో తరగతిలో 9.7/10 జిపిఏ పొందాడు.??అలాగే ఇంటర్మీడియట్లో కూడా ఎంపీసీ గ్రూపులో చదివి 941 మార్పులు కూడా సాధించాడు. అనంతరం కష్టపడి చదివి జె ఈ ఈ మెయిన్స్లో 96.9 శాతం మార్కులు సాధించి, 4797 ర్యాంక్ సాధించి ఎటి వరంగల్ లో సీటు సాధించాడు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ వరంగల్ నీటిలో విద్యాభ్యాసం పూర్తి చేయడానికి సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, ఒక్కో సంవత్సరానికి 71,50,000 వరకు ఖర్చు వస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే తన పై చదువుల కోసం ఎవరైనా సహాయం అందిస్తే తాను ఉన్నతంగా చదువుకొని మరికొంతమందికి ఉపయోగపడతానని అంటున్నాడు. ఎవరైనా మానవతావాది ముందుకు వచ్చి తమ కుమారుడి చదువుకు సహాయం అందిస్తే జీవితాంతం రుణపడి ఉంటామని ఆ తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. చదువుపై ఇష్టంతో ఎన్నో అవరోధాలు ఎదుర్కొని ఇంత దూరం వచ్చిన నీరటి రిషికి సహాయం అందిస్తే ఒక విద్య కుసుమాన్ని ఆదుకున్న వాళ్ళం అవుతాం. తనకు నేరుగా సహాయం అందించాలనుకునేవారు తనకు ఫోన్ చేస్తే వారి వద్దకు వెళ్తానని చెబుతున్నాడు. అలాగే ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే 91540 37615 కు సంప్రదించాలని కోరారు. బ్యాంకు ద్వారా పంపించాలనుకునే వారు. నీరటి రిషి ??అకౌంట్ నెంబర్. 41131965476 ఐఎఫ్ఎస్సి : SBIN0020143 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హుజురాబాద్ కి పంపించాలని వేడుకుంటున్నారు.

# మద్యం మత్తు... మొబైల్ దొంగతనం ఆరోపణ... బెదిరింపులు... చివరకు యువకుడి ఆత్మహత్య!

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

జమ్మికుంట సమీపంలోని మడిపల్లి రైల్వే గేట్ వద్ద ఓ యువకుడు ఉరివేసుకొని మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. కనగర్తి గ్రామానికి చెందిన రాసమల్ల అజయ్ (19) అనే యువకుడు మృతుడిగా గుర్తించారు. మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం – అజయ్, తన స్నేహితులతో కలిసి 02-08-2025 న జమ్మికుంటకు వెళ్లి వస్తున్న సమయంలో మడిపల్లి వద్ద రైలు గేటు మూసి ఉండడంతో అక్కడే మద్యం సేవించాడు. అదే సమయంలో కమలాపూర్ మండలం, భీంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మొబైల్ ఫోన్ను మద్యం మత్తులో తీసుకువచ్చినట్లు పేర్కొన్నాడు. తర్వాత రోజు, ఆ వ్యక్తి అయిన వీరన్న మరియు అతని కుమారుడు అజయ్ ఇంటికి వచ్చి – “నీ కొడుకు మా మొబైల్ తీసుకొచ్చాడు” అంటూ బూతులు తిట్టి, బెదిరించి వెళ్లిపోయినట్లు తెలిపారు.??ఈ ఘటన తరువాత, 05-08-2025 ఉదయం 6:30 గంటలకు అజయ్ ఎవరితో చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. అనంతరం ఉదయం 11 గంటల సమయంలో, ఫిర్యాదిదారుడి బావ అయిన బచ్చలి కొమురయ్య ఫోన్ చేసి, అజయ్ మృతదేహం మడిపల్లి రైల్వే గేట్ సమీపంలోని చెట్టుకి ఉరివేసుకొని కనిపించిందని తెలిపాడు. తన కుమారుడి మృతి పట్ల అనుమానం ఉన్నదని తెలిపిన రాసమల్ల ఐలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు



నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి
హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలసిన ఇల్లంతకుంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు . హాలో బీసీ చలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి నుండి ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలసి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత విషయాలు చర్చించడం జరిగింది. రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారు పార్టీ కి చేసిన సేవ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా దానికి మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించి సమీకరణాలు చూసి రాబోయే రోజులలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు .

# హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ని కలిసిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్.



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి
హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్నేహ శబరీష్ ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని ఇందిరమ్మ గృహముల నిర్మాణ ప్రోగ్రెస్ ను వివరించారు . పైలట్ ప్రాజెక్టు కింద దేశరాజు పల్లి లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు కలెక్టర్ ని ఆహ్వానించారు . అలాగే కమలాపూర్ మండలంలో నిర్మించి ఉన్న 450 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెండింగ్ లో ఉన్న మౌలిక వసతులను సత్వరమే పూర్తి చేయించి లబ్ధిదారులకు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, పోతనవేన రాజకుమార్, ఈజ్జిగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్నికలు జరుగు విధానం పై అవగాహన సదస్సు.

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన ప్రభుత్వ బాలికల మైనారిటీ పాఠశాలలో మంగళవారం రోజున, ఎన్నికలు, జరుగు విధానం వాటిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బాలికలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. వీరికి ఉపాధ్యాయురాల్లు ఎన్నికలు జరుగు విధానాన్ని వాటిపై అవగాహనను విద్యార్థులకు నేర్పించారు.ఎన్నికలలో ఎలా పాల్గొంటారు, ఎవరెవరు ఏ పాత్ర వహిస్తారు, అని విద్యార్థులకు ఉపాధ్యాయురాల్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థులకు ఎన్నికల గురించి పూర్తిగా అవగాహన వస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పాఠశాలలో విద్యార్థినిలకు విధిగా నేర్పిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నదియా ఫర్నాజ్, విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు,ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.








# మృణాల్ ఠాకూర్‌తో 'ధనుష్' డేటింగ్?

పాపులర్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, ధనుష్ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కొద్దిరోజులుగా హిందీ బెల్ట్‌లో ఈ డేటింగ్ పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనంతటికి కారణం వీరిద్దరూ కొన్ని ఈవెంట్‌లలో సన్నిహితంగా కనిపించడమేనని చెప్పుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వారిద్దరూ కలిసి ఒక వేడుకలో కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆగష్టు 1న మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ పాల్గొన్నారు. పార్టీ వీడియోలో ధనుష్ ఆమె చేతిని పట్టుకుని ఆత్మీయంగా మాట్లాడుతున్న దృశ్యం ఒకటి వైరల్ అయింది. ఆపై మృణాల్ ఠాకూర్ నటించిన కొత్త సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు ధనుష్ ప్రత్యేకంగా ముంబైకి వెళ్లారు. స్క్రీనింగ్ సమయంలో ధనుష్ చెవిలో మృణాల్ ఏదో గుసగుసలాడటం కనిపించింది. జులై 3న ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ బాలీవుడ్ సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌ను ముగించాడు. ఈ సందర్భంగా జరిగిన పార్టీకి మృణాల్ హాజరయ్యారు. అక్కడ కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. వారిద్దరితో పాటు తమన్నా భాటియా, కనికా ధిల్లాన్, భూమి పెడ్నేకర్ కూడా కనిపించారు. ఇలా పలు సందర్భాల్లో వారిద్దరూ కెమెరాలకు కనిపిస్తూ ఉండటంతో డేటింగ్ రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ధనుష్ గానీ, మృణాల్ గానీ ఈ పుకార్లపై అధికారికంగా స్పందించలేదు. నెటిజన్లు మాత్రం వీడియోలు షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. వారు ఒకరితో ఒకరు డేటింగ్ చేస్తున్నారని కనీసం వారికి అయినా తెలుసా..? అంటూ రూమర్స్ వ్యాప్తి చేసే వారికి పంచ్ డైలాగ్‌తో ఇచ్చాడు.



# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్!

ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.



# బ్లాక్ కలర్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న దెయ్యం పిల్ల..

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడుదలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. కుర్రాకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు మాత్రం పిచ్చెక్కిస్తున్నాయి.

# 'ఓలే ఓలే' పాట వచ్చేసింది.. మాస్ స్టెప్పులతో ఆకట్టుకున్న రవితేజ, శ్రీలీల

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. కర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళా రు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.



# 'కూలీ' విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా 'ఖైదీ'కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.

## ఘనంగా జిల్లా ఎస్.సి మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ గారి జన్మదిన వేడుకలు .



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్.సి మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట లోని స్థానిక సాయి మానసిక విద్యార్థుల పాఠశాల మరియు గౌతమ బుద్ధ అనాధాశ్రమంలో పిల్లలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది . అనంతరం పిల్లలకు స్వీట్స్ పండ్లు పంపిణి చేసారు . నా జన్మదిన%శీ% సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ప్రజల సమస్యల కోసం మరియు వారి సంక్షేమం కోసం పోరాటాలు చేయడం ఒక నిబద్ధత గల కార్యకర్తగా మా తండ్రి సీనియర్ నాయకులు దివంగత రవి ఠాకూర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం పార్టీలో జిల్లా స్థాయిలో ఉండడం పార్టీ లో క్రమశిక్షణగల కార్యకర్తగా ఎదగడం, పార్టీ కార్యక్రమలను తప్పకుండా నిర్వర్తించడం మా తండ్రికి నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీ లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి,రాకేష్ ఠాగూర్, కొండ్లే నాగేష్, నాగపురి విజయ్,ఎనగణమండ్ల రామస్వామి, యాంసాని సమ్మయ్య, శనిగరపు రవి, గట్టు రాకేష్, కొత్తగట్టు శివ, మోడం రంజిత్, చందా సంతోష్, ఎండి షబ్బీర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## జన జాగృతి సొసైటీ లోగో ఆవిష్కరణ..




సామాన్యుడి అస్త్రం షాద్ నగర్

జన జాగృతి సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ కొత్తగా రూపొందించిన లోగోను రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ చంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు సమాజంలో పలు మార్పులకు పునాది వేశాయని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం, హక్కులపై అవగాహన కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సేవా దృక్పథంతో పాటు సమర్థ కార్యాచరణ ఉండే సంస్థలు మాత్రమే దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపగలవు" అని అన్నారు. కార్యక్రమంలో జేజేస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ జన జాగృతి సొసైటీ ద్వారా రాబోయే రోజుల్లో ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతాము. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్య, సామాజిక న్యాయం అంశాలపై ఉద్యమాలు కొనసాగిస్తాం" అని చెప్పారు. ఇక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం ప్రవీణ మాట్లాడుతూ సంస్థ లక్ష్యాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి. ఈ సందర్భంగా వందల సమర్పణగా సేవా శ్రద్ధను పంచుకుంటున్నాం అని వివరించారు. కార్యక్రమంలో జేజేస్ రాష్ట్ర కోశాధికారి మరియు సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గారు పాల్గొని, సంస్థ నూతన నిర్దేశాలపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన సేవా కార్యక్రమాలు సమాజం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. యువత ఈ సంస్థ ద్వారా సామాజిక బాధ్యతను గుర్తించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమం పట్ల హాజరైన సభ్యులు ప్రశంసలు తెలిపి, భవిష్యత్తులో మరింత సమర్థంగా పనిచేయాలని సంకల్పించుకున్నారు...

## తెలంగాణ పోలీసులపై మరోసారి మండిపడ్డ హైకోర్టు

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :




పాడి కౌశిక్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు పోలీసులు ఏ సెక్షన్లు పెట్టాలో ఫిర్యాదుదారులే చెబుతారా అంటూ ఆగ్రహం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఆరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు ఐపీసీ సెక్షన్ 504 (శాంతి భద్రతలకు విఘాతం), 505 (2) (విద్వేషం రేకెత్తించడం), సెక్షన్ 500 (పరువు నష్టం) కింద పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల ఆధారంగా ఏకపక్షంగా, రాజకీయ దురుద్దేశంతో కేసులు నమోదు చేశారని వాదనలు వినిపించిన కౌశిక్ రెడ్డి తరపు లాయర్ . ఒక నిర్దిష్ట చట్టంలోని నిబంధన కింద నేరాన్ని నమోదు చేయాలని పోలీసు అధికారిని ఫిర్యాదుదారుడు ఎలా ఆదేశించగలడని. ఒకే తరహా అభియోగంపై ఒకే కేసు ఉండాలన్న సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని మండిపడ్డ హైకోర్టు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై నమోదైన ఆరు ఎఫ్ఐఆర్‌ల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు:

**అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసపుచ్చిన రేవంత్ రెడ్డి:**
**కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్**




సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ):

కడ్తాల్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కాంగ్రెస్ పరిపాలన సరిగా లేదని అబద్ధపు ప్రచారాలు దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అదేవిధంగా రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ఇలాంటి అభివృద్ధి చేయడం లేదని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరత్ నాయక్ కాంగ్రెస్ పరిపాలన పై మండిపడ్డారు. పలువురు పార్టీ సీనియర్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను ఎంతగానో అభివృద్ధి చేశాడు. తెలంగాణను దేశంలోనే ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దాడు. కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధిని చూసి పలువురు పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి కృష్ణయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ,ప్రవీణ్ కుమార్,సుదర్శన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నరసింహ, జైపాల్ రెడ్డి,రమేష్, రాములు, వెంకటేష్ , శ్రీకాంత్ చరణ్,బిక్షపతి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలి ..

**హుజురాబాద్ ఎమ్మార్వో కనకయ్య**



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో సర్వే శిక్షణ పొందుతున్న విద్యార్థులను కరీంనగర్ జిల్లా కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలి అని హుజురాబాద్ మండల ఎమ్మార్వో కనకయ్య విద్యార్థులకు తెలిపారు .
ఈ మేరకు హుజురాబాద్ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ట్రైనీ సర్వేయర్లు ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా హుజురాబాద్ మండల ఎమ్మార్వో కనకయ్య మాట్లాడుతూ శిక్షణ సమయంలో సర్వే అంశాలపైనా పట్టు సాధించాలని , శిక్షణ అనంతరం రైతుల సమస్యలకు పరిష్కారం చూపాలని విద్యార్థులకు తెలిపారు .

## ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

**యూఎస్ పీసీ ఆధ్వర్యంలో జిల్లా ధర్నా యూఎస్ పీసీ నాయకుల పిలుపు**

జనగామ,ఆగస్టు 05 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని ,ఎన్నికల మ్యానిఫెస్టో ను అమలుపరచాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పీసీ) నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు చంద్రశేఖర్ రావు ,ఎన్ఎన్ రాజు , షరీఫ్ ,సత్తయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించి నిర్వహించిన ధర్నా శిబిరానికి ముఖ్య అతిథులు గా హాజరైన రంజిత్ కుమార్ ,శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్సును రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆగస్ట్ 23 వ తేదీన పెద్ద ఎత్తున ఉపాధ్యాయులతో రాష్ట్ర స్థాయి ధర్నా చేస్తామని హెచ్చరించారు ధర్నా అనంతరం యూఎస్ పీసీ నాయకులు జనగామ కలెక్టర్ కార్యాలయ ఎ ఎ ఓ సరస్వతి ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ పీసీ బాధ్యులు మదూరి వెంకటేష్ ,అంకుషావలి, ఇప్ప రాం రెడ్డి , శాడ రవి తో రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస రావు ,కుర్రెముల యాదగిరి గౌడ్ ,కళావతి ,మంగు జయ ప్రకాష్ ,చిక్కుడు శ్రీనివాస్ ,రాజీ రెడ్డి , వజ్రయ్య , లక్ష్మణ్ జీ ,కందుల శ్రీనివాస్ ,కృష్ణ ,బాబయ్య చొక్కయ్య ,శివరాం ,అఫ్సర్ ,శ్రీనివాస్ ,దూడయ్య ,అశోక్ , లతో పాటు 100 మంది ఉపాధ్యాయులు ధర్నా లో పాల్గొన్నారు

## అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో రోడ్డు మరమ్మతులు

జనగామ,ఆగస్టు 05 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



సంజయ్ నగర్ లో భగత్ సింగ్ చౌక్ వద్ద డ్రైనేజ్ నిండి నీటితో మోరిలన్నీ రోడ్డు పైకి రావడంతో సమస్యపై వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బంది మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరబోయిన పాండు యాదవ్ జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ భగత్ సింగ్ చౌక్ వద్ద వర్షపు మీరు మరియు పై నుంచి కిందికి వచ్చిన డ్రైనేజీలో మట్టి ఇసుకతో నిండి రోడ్డుపై నీళ్లు నిలవడంతో జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థకు అధ్యక్షుడు మంతెన మణికుమార్ వెంటనే సమస్యపై తెలియజేయడంతో జనగామ మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పరిష్కరించడం జరిగింది వారికి ధన్యవాదములు ఈ కార్యక్రమంలో కడకంచి రమేష్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య పులి, శేఖర్ మున్సిపల్ జవాన్ రాజు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా తమ గురువు జన్మదిన వేడుకలు

జనగామ,ఆగస్టు 05 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక




వైస్ చైర్మన్, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ కియో శిహాన్ రాపోలు సుధర్శన్ పుట్టినరోజు సందర్భంగా తన శిష్యుడు కరాటే మాస్టర్ కొయ్యడ రవి నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట అల్పాహారాన్ని అందించి ఘనంగా తమ గురువు జన్మదిన వేడుకలు జరిపించారు వైస్ చైర్మన్, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కియో) శిహాన్ రాపోలు సుధర్శన్ పుట్టినరోజు సందర్భంగా తన శిష్యుడు కరాటే మాస్టర్ కొయ్యడ రవి జనగామ పట్టణంలోని ఎల్లమ్మ టెంపుల్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట అల్పాహారాన్ని అందించి ఘనంగా తమ గురువు జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రాపోలు సుదర్శన్ అన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ టీం జనగాం అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ యువతలో ఉత్సాహం నింపుతున్నారు అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి కొయ్యడ రవి మాస్టర్ భగవాన్ సింగ్ పండుగ నరేష్ ని అభినందించారు

## తెలంగాణ యువత ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ రాజేందర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ యూవత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ .**



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

తెలంగాణ యువత ఆధ్వర్యంలో జర్నలిస్ట్ రాజేందర్ జన్మదిన వేడుకలు జమ్మికుంట లోని మురళి థియేటర్ సమీపాన కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిచారు . అనంతరం తెలంగాణ యూవత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ జమ్మికుంట లోని గత 20 సంవత్సరాలుగా అనేక రకమైన పత్రికలో కీలకంగా పనిచేసి తనదైన శైలిలో వార్తలను సేకరించి ప్రభుత్వాలకు ప్రజలకు ఒక వారధిగా పని చేసినటువంటి రాజేందర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని,తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు సతీష్ సాయని రవి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,శ్రీపతి నరేష్ నాయకులు సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తాకీ వ్యక్తి మృతి

పరిశిక రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సామాన్యుడి అస్త్రం గుండాల, ఆగస్టు 5



గుండాల మండలం వెన్నెల బైలు గ్రామానికి చెందిన పరిశిక రాజు విద్యుత్ షాక్ తో అకాల మరణానికి గురయ్యారని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం గుండాల మండల కార్యదర్శి గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గుండాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉదయాన్నే చేను పనుల కోసం వెళ్ళే మృత్యు వాదపడ్డారని, విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబాని ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఐదు లక్షలు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.